మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 14
పేజీలు : 3

బుధవారం
30 జూలై, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## సుప్రీంకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

**టీ మీడియా జూలై 29,హైదరాబాద్ బ్యూరో:**



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీంకోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను ఆశ్రయించారు.ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధించిన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి . తదుపరి విచారణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు.అయితే ఈ అంశంపై పిటిషనర్ తరపు న్యాయవాది రితీష్ పాటిల్.. కోర్టు సాక్షిగా క్షమాపణ కోరారు. కేసు విత్‌డ్రా చేసుకునేందుకుఅనుమతివ్వాలని కోరారు. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోవద్దంటూ సీజేఐ ప్రశ్నించారు. కోర్టు ధిక్కరణ నోటీస్‌పై లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. సమాధానం ఆమోదయోగ్యంగా ఉంటేనే.. కోర్టు పరిగణలోకి తీసుకుంటుందని సీజేఐ పేర్కొన్నారు. ఈ కేసుపై తదుపరి విచారణను ఆగస్టు 11 కు వాయిదా వేశారు.

# ఆపరేషన్ సిందూర్ ఆపాలని

## ప్రపంచంలో ఏ నేత చెప్పలేదు -ప్రధాని నరేంద్ర మోదీ



**టీ మీడియా ,జులై 29,ఢిల్లీ బ్యూరో :**

ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత కూడా మాకు చెప్పలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పాకిస్థాన్ భారీగా దాడి చేయబోతోందని మే9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తనకు ఫోన్ చేసి హెచ్చరించారని మోదీ చెప్పారు. పాక్ దాడి చేస్తే భారీ మూల్యం చెల్లించుకుంటుందని ఆ సమయంలో వాన్స్‌కు చెప్పానని తెలిపారు. అందుకు అనుగుణంగానే మే 9,10న పాకిస్థాన్ వాయుస్థావరాలపై భీకర దాడులు చేశామని ప్రధాని గుర్తుచేశారు.మే 9 రాత్రి అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాతో ఫోన్‌లో మాట్లాడేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో నేను సైనికులతో సమావేశంలో ఉన్నాను. ఆ తర్వాత జేడీ వాన్స్‌కు తిరిగి ఫోన్ చేశాను. మూడు, నాలుగు సార్లు ఫోన్ చేశారు ఏంటి విషయం అని అడిగాను. పాకిస్థాన్ భారీగా దాడులు చేసేందుకు సిద్ధమవుతోందని వాన్స్ చెప్పారు. పాక్ ఎలాంటి దాడి చేసినా తాము చూసుకుంటామని వాన్స్‌కు చెప్పా. బుల్లెట్‌కు సమాధానం ఫిరంగులతో చెబుతామని వాన్స్‌కు బదులిచ్చాను. మే 9, 10న దాడి చేసి పాకిస్థాన్ సైనిక సామర్థ్యాలను తీవ్రంగా దెబ్బతీశాం. పాకిస్థాన్‌కు ఎవరు సహాయం చేసినా, చూస్తూ ఊరుకునేది లేదని చెప్పాం. పాకిస్థాన్ మళ్లీ ఎలాంటి కుయుక్తులు చేసినా, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది. పాక్ ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడినా దీటుగా బదులిస్తాం."ఆయుధపరంగా ఎంత పటిష్టంగా ఉన్నా శాంతి కోసమే ప్రయత్నిస్తామని మోదీ అన్నారు. భారత్ యుద్ధ దేశం కాదనని బుద్ధ దేశమని చెప్పారు. పీవోకేను తిరిగి కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ సహా విపక్షాలు అడుగుతున్నాయని, ఎవరి కాలంలో పీవోకే పాకిస్థాన్ కబ్జాలోకి వెళ్లిపోయిందో అందరికీ తెలుసన్నారు. దేశ భద్రత విషయంలో కాంగ్రెస్ మొదట్నుంచీ ఉదాసీనంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. 1971లో పీవోకేను వెనక్కి తీసుకునే అవకాశం వచ్చినా ఉపయోగించుకోలేదని, వేలమంది పాకిస్థాన్ సైనికులు మనకు బందీగా చిక్కారని గుర్తు చేశారు. 1971లో మన సైన్యం పాక్ భూభాగంలో వేల కిలోమీటర్లు ముందుకెళ్లిందని, ముందుచూపుతో వ్యవహరించి ఉంటే పీవోకేను అప్పుడే తిరిగిపొందేవాళ్లమని తెలిపారు. పీవోకేను తిరిగిపొందే సువర్ణావకాశాన్ని కాంగ్రెస్ వృథా చేసిందని ఆరోపించారు. 1974లో కచ్చతీవ్ దీవులను శ్రీలంకకు అప్పగించారని విమర్శించారు.పహల్గాం ఘటన తర్వాత సరిహద్దులు మూసేశాం. వీసాలు రద్దు చేశాం. పాక్‌కు మోస్ట్ ఫేవర్డ్ నేషన్ హోదా తొలగించాం. దేశ భద్రత విజన్ కాంగ్రెస్‌కు గతంలో లేదు. భవిష్యత్‌లో వచ్చే ప్రశ్నేలేదు. స్వాతంత్ర్యం తర్వాత తీసుకున్న నిర్ణయాలతో భారత్ ఇప్పటికీ శిక్ష అనుభవిస్తోంది. కాంగ్రెస్ హయాంలో 38 వేల చ.కి.మీ చైనాకు ధారాదత్తం చేశారు. వివాదాల పరిష్కార పెత్తనాన్ని ప్రపంచ బ్యాంకుకు అప్పగించారు. పాక్‌కు అనుకూలంగా నెహ్రూ సింధు జలాల ఒప్పందం చేసుకున్నారు. నదులు మనవి జలాలు పాకిస్థాన్‌కు అన్నట్లుగా నెహ్రూ వ్యవహరించారు. సింధుజలాల ఒప్పందం జరగకపోయి ఉంటే పంజాబ్, రాజస్థాన్ సస్యశ్యామలం అయ్యేవి. చివరికాలంలో నెహ్రూ తన తప్పు తెలుసుకున్నారు.అని మోదీ అన్నారు.ఆపరేషన్ సిందూర్ ఇప్పటికీ ఉగ్రదాడుల మాస్టర్‌మైండ్‌కు నిద్రలేని రాత్రులు ఇస్తోందని ప్రధాని అన్నారు. లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో పాల్గొన్న ప్రధాని, త్రివిధ దళాల సంయుక్త కార్యాచరణ పాక్‌ను కోలుకోలేకుండా చేసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ రూపంలో పాక్ భారీ మూల్యం చెల్లించుకుందన్నారు. పాక్ అణ్వస్త్ర బ్లాక్ మెయిలింగ్‌లకు కాలం చెల్లిందన్నారు. ఉగ్రవాదంపై భారత్ పోరును ఎవరూ అడ్డుకులేరని ప్రధాని స్పష్టం చేశారు.ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన క్రూరమైన ఘటన దేశాన్ని హింసాకాండలోకి నెట్టడానికి చేసిన ప్రయత్నమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అమాయక ప్రజలను, మతం అడిగిన తర్వాత ఉగ్రవాదులు కాల్చి చంపిన విధానం, క్రూరత్వానికి పరాకాష్టగా అభివర్ణించారు. భారత్‌లో అల్లర్లను వ్యాప్తి చేయడానికి చేసిన కుట్ర అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని అన్నారు. 140 కోట్ల భారత ప్రజలు ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతో విజయోత్సవాలు జరుపుకుంటోందని ఆయన లోక్‌సభలో వివరించారు. తాను ఎప్పుడూ భారత ప్రజల పక్షాన నిలబడతానని అన్నారు.

# కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్

## అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

**టి మీడియా,జూలై 29,హైదరాబాద్బ్యూరో:** హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కోర్ సిటీ ఏరియాలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని చెప్పారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి గారు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. కాలుష్య రహితంగా మార్చే ప్రణాళికలతో పాటు పాతబస్తీ మెట్రో విస్తరణ పనులు, మూసీ రివర్ ఫ్రంట్, మిరాలం ట్యాంక్ ప్రాంతాన్ని పర్యాటక అభివృద్ధి వంటి అంశాలపై ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదని అన్నారు. నగరాన్ని కాలుష్య రహితంగా మార్చడంతో పాటు 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. ఆ ప్రణాళికలు రూపొందించడంలో ఆయా మహానగరాల్లో ఎదురవుతున్న సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. "నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని, నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని నిఘా పెట్టాలని చెప్పారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా, మురుగు నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా, సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బోర్డు తమకున్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలి. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక



ప్రదేశాలుగా తీర్చిదిద్దేలా కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలి. పాతబస్తీలో మెట్రో పనులకు అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున అక్కడ మెట్రో పనులు వేగవంతం చేయాలి. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యాన్ని సహించేది లేదు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలి.." అని చెప్పారు.మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి గ ఆదేశించారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ప్రత్యేకత కలిగిన ఒక ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలి. నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల్లో పురోగతిపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో టూరిజం ప్లాజా నిర్మించాలనిఅభిప్రాయపడ్డారు సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారితో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గంజాయి కంటే ఎక్కువ మత్తు

- మత్తు మందు పక్కదారి
- ప్రభుత్వ ఆసుపత్రులే అడ్డా

**టీ మీడియా, జులై 29, నిర్మల్**



మత్తు మహా చెడ్డది. తాత్కాలిక ఆనందానిచ్చే మత్తు కోసం యువత పక్కదారి పడుతున్నారు. ఇంకొందరైతే ఎప్పటికప్పుడు కొత్తదారుల్లో కొత్త మత్తును వెతుక్కోవడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. ప్రాణాలకు ప్రమాదమని తెలిసినా దీనిగురించి పట్టించుకోవడం లేదు. దీన్నే మరికొందరు దందాగా మార్చుకోవాలని చూస్తున్నారు. దీనికి కొన్ని ఆసుపత్రులే అడ్డాగా మారుతుండటం గమనార్హం. ఆసుపత్రుల్లో పర్యవేక్షణ లోపం, పెద్దగా ఎవరికీ అనుమానాలు రాకపోవడంతో ఇప్పుడిప్పుడే ఈ తరహా ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.శస్త్రచికిత్సల సమయంలో నొప్పి తీవ్రతను అనుసరించి రోగులకు ఇచ్చే మత్తు మందు ఇంజెక్షన్లు కొందరికి అక్రమ సంపాదనకు ఉపయోగపడుతున్నాయి. నిర్మల్?లో ఆసుపత్రి నిర్వాహకులతో కుమ్మక్కుకావడంద్వారాలేదావారికితెలియకుండానే ఇలాంటి ఇంజెక్షన్లు కాజేస్తున్నారు. ఆ తర్వాత వాటిని యువతకు విక్రయిస్తూ డబ్బులు గడిస్తున్నారు. రెండున్నర నెలల క్రితం జిల్లా కేంద్రంలో ఈ తరహా ఘటన వెలుగు చూడగా, తాజాగా అదే రీతిలో మరో ఘటన బయటపడింది.

### యూట్యూబ్‌లో చూసి

గతంలో పట్టుబడ్డ సంఘటనలో నిర్మల్ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ప్రైవేటు ఆసుపత్రిలో పని చేసే క్రమంలో మందులపై అవగాహన ఏర్పడింది. అతడు రోగులకు మత్తు వచ్చేందుకు వినియోగించే ఇంజెక్షన్? గురించి యూట్యూబ్?లో చూసి అతడు తెలుసుకున్నాడు. మిత్రులతో పంచుకొని, సులభ సంపాదనకు వారినీ కూడా ప్రేరేపించి అందులోకి దించాడు. వాట్సప్? గ్రూప్?ను సైతం ఏర్పాటు చేసి దందా మొదలుపెట్టాడు.

### దందా జరగకుండా జాగ్రత్తలు

ఆసుపత్రులు, అనుబంధంగా ఉన్న మందుల దుకాణాల నిర్వహణపై పర్యవేక్షణ లేకనే ఈ దందా సాగిపోతున్నట్లు తెలుస్తోంది.వైద్యుడి చీటీ లేకుండా మందుల దుకాణాల్లో ఇంజెక్షన్లు విక్రయించొద్దు.ఆసుపత్రి యాజమాన్యం సైతం ఈ ఇంజెక్షన్ల వివరాలను ఎప్పటికప్పుడు గమనించాలి.దీనిపై ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనికి నిదర్శనమే తరచూ వెలుగుచూస్తున్న ఘటనలు.ఆసుపత్రుల్లో వాడాల్సిన మత్తుమందును దర్జాగా బయటకు తీసుకొచ్చి వాటిసాయంతో మత్తు వ్యాపారం కొనసాగిస్తున్నారంటే ఏ స్థాయిలో వారు ఏర్పాట్లు చేసుకున్నారో అర్థం చేసుకోవచ్చు.గంజాయి అలవాటున్న వారిని : గంజాయి అలవాటున్న వారిని లక్ష్యంగా చేసుకున్న ఈ బృందం గంజాయి కన్నా ఈ ఇంజెక్షన్?తో మరింత మత్తు వస్తుందని ఆకర్షిస్తున్నారు. ఆసుపత్రుల నుంచి ఇంజెక్షన్లు, సిరంజీలను తీసుకొచ్చి, వాటిని వినియోగదారులకు చేరవేసేవారు. ఒక ఇంజెక్షన్?లో 5 మి.లీ. మందు ఉంటుంది. ఒక్కో సిరంజీలో 1 మి.లీ. నింపి ఒక్కొక్కరికీ రూ.500 చొప్పున విక్రయిస్తూ ఉండేవారు. ఇలా ఒక ఇంజెక్షన్? విక్రయిస్తే రూ.2,500 రాగా, ఇలా వచ్చిన డబ్బులను నలుగురు పంచుకునేవారు. తాజాగా పట్టుబడ్డ నలుగురు వ్యక్తుల బృందం వద్ద శస్త్రచికిత్స సమయంలో మత్తు కోసం వినియోగించే ఇంజెక్షన్లు పోలీసులకు చిక్కాయి. వీటిని ఆసుపత్రుల నుంచి అపహరించి తీసుకొచ్చేవారని, ఆపై సరఫరా చేస్తూ ఉండేవారని ప్రాథమిక విచారణలో స్పష్టంగా తెలిసింది.

## ముద్ర రూ.140 కోట్ల కుంభకోణం

- నకిలీ ఉద్యోగ ఆఫర్లు, పెట్టుబడులతో
- తెలంగాణ, ఏపీ రైతులు, యువతను మోసం అరెస్టు



**టీ మీడియా ,జులై 29, హైదరాబాద్:** ఉద్యోగాలు, అధిక వడ్డీల పేరిట రెండు వేల మందికి పైగా మోసగించి రూ.140 కోట్లు వసూలు చేసిన ముద్ర అగ్రికల్చర్ స్కిల్ డెవలప్?మెంట్ మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ తిప్పనేని రామదాసప్ప నాయుడును తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు. అతనితో పాటు కుమారుడు సాయి కిరణ్?ను కూడా అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించారు. తెలుగు రాష్ట్రాలో 330 బ్రాంచులు తెరిచి రూ.140 కోట్లు వసూలు చేశాడు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులు పెట్టారు. జీతాలు ఇవ్వకుండా, పెట్టుబడి పెట్టి వారికి చెల్లింపులు చేయకపోవడంతో బాధితులు తెలంగాణాతో పాటు ఆంధ్రప్రదేశ్?లోను పలు పోలీస్? స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. అనేక చోట్ల కేసులు నమోదవడం, బాధితుల సంఖ్య ఎక్కువ ఉండటంతో కేసును సీఐడీకి బదిలీ చేయగా దర్యాప్తు చేసిన పోలీసులు అమరావతిలో తిప్పనపల్లి రామదాసప్ప ఆయన కుమారుడు సాయి కిరణ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించారు.ఈ భారీ ఆర్థిక కుంభకోణం తెలంగాణ. ఆంధ్రప్రదేశ్ అంతటా వేలాది మందిని మోసం చేసిందని అరెస్టు చేసిన తెలంగాణ నేర పరిశోధన విభాగం తెలిపింది.

### దుర్బలమైన వారిని లక్ష్యంగా

ఈ మోసం రైతులు, నిరుద్యోగ యువత మరియు రోజువారీ కూలీ కార్మికులను లక్ష్యంగా చేసుకుంది. నాయుడును ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి నుండి సి ఐ డిఅధికారులు అరెస్టు చేయగా, ఆయన కుమారుడు మరియు సహ నిందితుడు తిప్పేనేని సాయి కిరణ్‌ను హైదరాబాద్ నుండి అదుపులోకి తీసుకున్నారు.ఇద్దరినీ హైదరాబాద్‌లోని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.ప్రభుత్వ సహాయం అందిస్తామని చెప్పి మోసం నిర్వహించారు.రామదాసప్ప నాయుడు ,అతని సహచరులు ఉద్దేశపూర్వకంగా కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి ముద్ర యోజన పేరును అనుకరించి సహకార సంఘాన్ని స్థాపించారని, ఇది ప్రభుత్వ చొరవ అని ప్రజలను నమ్మించేలా తప్పుదారిపట్టించారనిదర్యాప్తులోతేలింది.సలహాదారుల చేతిలోరూ.19లక్షలు మోసపోయారు.నిందితుడు డిపాజిట్లపై అధిక వడ్డీని ఇస్తానని, సభ్యులుగా చేరిన వారికి శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలను ఇస్తానని హామీ ఇచ్చాడు. సొసైటీని త్వరలో ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకుగా మారుస్తామని కూడా అతను చెప్పాడు.ఈ హామీలు, ముఖ్యంగా వార్తాపత్రిక ప్రకటనలతో కలిపి, 2,000 'ప్రభుత్వ మార్కెటింగ్ సూపర్‌వైజర్' ఉద్యోగాలను ప్రోత్సహించడం వల్ల వేలాది మంది తమ పొదుపులను పెట్టుబడి పెట్టడానికి దారితీశాయి.స్కామ్ అమ్మడానికి 1,600 మంది ఉద్యోగులను నియమించారు.బాధితులను వాటా మూలధనం మరియు పెట్టుబడి బాండ్లను కొనుగోలు చేసే నెపంతో డబ్బు డిపాజిట్ చేయమని కోరారు.ఫిక్స్‌డ్ డిపాజిట్లను అందించడానికి బదులుగా, సొసైటీ దరఖాస్తుదారుల అసలు సర్టిఫికెట్లను నిలుపుకుంది , అనుమానం లేని రైతులు మరియు చిన్న వ్యాపారుల నుండి డిపాజిట్లను సేకరించడానికి దాదాపు 1,600 మంది ఉద్యోగులను నియమించింది. డిపాజిట్ లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైనఫలితంగాఉద్యోగులజీతాలనుండి కోతలువిధించబడ్డాయి. రాజీనామా చేసిన వారికి వారి సర్టిఫికెట్లు , రిటర్న్‌లను నిరాకరించారు. అనేక మంది మాజీ ఉద్యోగులు సొసైటీ స్వంత ప్రచురణ అయిన మార్గదర్శి ద్వారా ప్రతికూల పత్రికల బెదిరింపులతో తమను బ్లాక్‌మెయిల్ చేశారని ఆరోపించారు, ఇది వారిని సామాజిక వ్యతిరేక అంశాలతో తప్పుగా ముడిపెట్టిందని ఆరోపించారు.ప్రజల నుండి వసూలు చేసిన పెద్ద మొత్తాలను ఆంధ్రప్రదేశ్‌లోనిపారిశ్రామిక ప్లాట్లను కొనుగోలు చేయడానికి మళ్లించారని సి ఐ డి దర్యాప్తులో తేలింది. మోసపూరిత సొసైటీ సుమారు 330 శాఖలను తెరిచి 2,000 మందికి పైగా బాధితులను మోసం చేసిందని భావిస్తున్నారు.

### పలు జిల్లాల్లో క్రిమినల్ కేసులు

అనేక ఫిర్యాదుల తరువాత, తెలంగాణ అంతటా నల్లకుంట, కాచిగూడ, గంభీరావుపేట, రామాయంపేట, దుబ్బాక, వేములవాడ, అచ్చంపేట మరియు ఆత్మకూర్ సహా వివిధ పోలీస్ స్టేషన్లలో నిందితులపై ఈ క్రింది కేసులు నమోదయ్యాయి.అన్ని కేసులు ఐపీసీ సెక్షన్లు 406 (నేరపూరిత నమ్మక ద్రోహం), 420 (మోసం), 506 (నేరపూరిత బెదిరింపు), 409 (ప్రభుత్వ ఉద్యోగి లేదా బ్యాంకర్ ద్వారా నేరపూరిత నమ్మక ద్రోహం), మరియు తెలంగాణ ఆర్థిక సంస్థల డిపాజిట్ల రక్షణ చట్టం, 1999 లోని సంబంధిత నిబంధనల కింద నమోదు చేయబడ్డాయి.అవాస్తవిక రాబడిని అందించే లేదా ప్రభుత్వ అనుబంధం ఉన్నట్లు నకిలీ వాదనలు చేసే నమోదుకాని ఆర్థిక సంస్థల బారిన పడకుండా ప్రజలను సి ఐ డిహెచ్చరించింది. పెట్టుబడి పెట్టే ముందు భారతీయ రిజర్వ్ బ్యాంక్‌తో వారి ఆధారాలను ధృవీకరించుకోవాలని పౌరులను కోరారు.నిధుల ప్రవాహాన్ని ట్రాక్ చేయడానికి, ఇతర లబ్ధిదారులను గుర్తించడానికి మరియు దుర్వినియోగం చేయబడిన మొత్తాలను తిరిగి పొందడానికి తదుపరి దర్యాప్తు జరుగుతోంది.

## స్థానికంగా పనిచేస్తున్న నేతకే జూబిలీహిల్స్

**టీ మీడియా జూలై 29,హైదరాబాద్ బ్యూరో:**



జూబిలీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానికంగా పనిచేస్తున్న నేతకే జూబిలీహిల్స్ టికెట్ దక్కుతుదని ఆయన స్పష్టం చేశారు. స్థానిక కాంగ్రెస్ నేత అజారుద్దీన్‌తో కలిసి ఆయనీ వ్యాఖ్యలు చేశారు. ఎవరి పేరు ఫైనల్ చేస్తారనేది హైకమాండ్ నిర్ణయిస్తుందని పొన్నం ప్రభాకర్ అన్నారు. సర్వేలు, అంతర్గత వ్యవహారాలు చూసుకుని అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఇతర నియోజకవర్గాల నేతలకు ఇక్కడ ఛాన్స్ లేదని పొన్నం స్పష్టం చేశారు.జూబ్లీహిల్స్ టికెట్ కోసం కాంగ్రెస్‌లో ఇప్పటికే గట్టి పోటీ నెలకొంది. అజారుద్దీన్, అంజన్ యాదవ్, నవీన్ యాదవ్‌తోపాటు మేయర్ విజయలక్ష్మి, పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి ప్రయత్నాలు మొదలు పెట్టారు. పోటీకి మరికొందరు సీనియర్లు సైతం ఉత్సాహం చూపుతున్నారు. గత ఎన్నికల్లో జూబిలీహిల్స్‌లో పోటీ చేసి ఓటమిపాలయ్యారు అజారుద్దీన్. ఈసారి జూబిలీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. జూబిలీహిల్స్ నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని అన్నారు.అనారోగ్యంతో ఇటీవల జూబిలీహిల్స్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిచెందడంతో.. ఆ స్థానంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. సానుభూతి కోణంలో ఇతర పార్టీలు పోటీపెట్టకూడదన్న సంప్రదాయాలు పక్కకుపోయి చాలారోజులైంది కాబట్టి%ా% అక్కడ బైపోల్ భీకర స్థాయిలోనే జరిగే అవకాశం కనిపిస్తోంది. అయితే, 2023లో జూబిలీహిల్స్ సహా కోర్ హైదరాబాద్ మొత్తం సీట్లు గెలిచిన బీఆర్ఎస్.. ఇప్పుడు అదే పట్టును నిలుపుకోవాలని చూస్తోంది. సిట్టింగ్ స్థానమైన జూబ్లీహిల్స్‌లో మరోసారి బంపర్ మెజార్టీతో గెలిచి%ా% ప్రభుత్వంపై వ్యతిరేకత నిజమేనని నిరూపించాలన్న కసితో ఉంది.

## ఏఎంసి చైర్మన్‌కు శుభాకాంక్షలు

**టీ మీడియా జులై 29 వరంగల్ బ్యూరో :**



పరకాల ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన వ్యవసాయ మార్కెట్ కమిటీలి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీల జిల్లా ఫోరం అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన శుభ సందర్భంగా పరకాల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పాలక మండలి సభ్యులు ఘనంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ (బుజ్జన్న) డైరెక్టర్స్ దాసరి బిక్షపతి, భోగం కమల, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజిరెడ్డి, బుడిమే రాజయ్య, ఎండి రంజాన్, గాదే విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

- సీఐ.ఇంద్రసేనారెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్

**టీ మీడియా,జులై 29,గోదావరిఖని :**




వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోడా.సురభి శ్రీధర్ చేస్తున్న సేవలు అభినందనీయమని గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ అన్నారు.మంగళవారం గోదావరిఖని చంద్రబాబు కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు,కళ్యాణ్ నగర్ లోని హాలీవుడ్ షఉస్ నిర్వాహకులు షేక్ జాన్ మహమ్మద్,తాజ్ సహకారంతో వెలుగు సామాజిక స్వచ్ఛ ఆధ్వర్యంలో విద్యార్థులకు షఉ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ హాజరై అనంతరం వారు మాట్లాడారు.హాలీవుడ్ షఉ యాజమాన్యం సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో షఉలు,సాక్స్ లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు క్రమం తప్పకుండా తమ పిల్లల్ని స్కూలుకు పంపించాలని అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పిల్లలకు అవసరమయ్యే వాటిని అందిస్తామని సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం.కిరణ్ కుమార్, అధ్యాపకులు రామలక్ష్మి, స్వప్న,బొల్లం మధు,షేక్ జాన్,మహమ్మద్,టి.అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగా అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేయాలి

**టీ మీడియా, జులై 29, వనపర్తి బ్యూరో :**



రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా మరిచిపోయారని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కారదర్శి కిరణ్ విమర్శించారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రైతు సంఘం జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన 18 నెలలో ఎక్కడ కూడా గురుకులాలకు, జూనియర్ కళాశాలలకు, సంక్షేమ హాస్టళ్ళ వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయలేదన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దగ్గరే విద్యా శాఖను పెట్టుకుని నిధులు కేటాయించకపోతే విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని విమర్శించారు. రాష్ట్రంలో కొత్త యూనివర్సిటీల పేరుతో వందల కోట్లు తమ ఆదాయాన్ని పెంచుకోవడం కోసం ఏర్పాటు చేయడం తప్ప ఎలాంటి ఉపయోగం లేదన్నారు.వందల కోట్లు పెట్టి అందాల పోటీలను పెట్టిన ముఖ్యమంత్రి విద్యారంగ అభివృద్ధికి బడ్జెట్ లేవనడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్రంలో గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ఆసుపత్రులలో ప్రాణాలతో కొట్టుమిట్టాడు తుంటే కనీసం అనగారిన విద్యార్థులను పరామర్శించ డానికి తనకి సమయం లేదన్నారు.పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఆంజనేయులు, రాజ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు..

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఆసుపత్రి విధులకు సకాలంలో హాజరు కావాలి..

**టీ మీడియా,జులై 29,పెద్దపల్లి :**




విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆసుపత్రిలో ఉదయం 11.30 గంటల వరకు ఆర్.ఎం.ఓ డాక్టర్ టి.వి.రాజశేఖర్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.రాజశేఖర్,ఎం.ఎన్.ఓ శంశీర్ ఖాన్,ఎన్.సి.డి కాంట్రాక్ట్ ఉద్యోగి సాహితీ ప్రియ లు విధులకు హాజరు కాకపోవడాన్ని జిల్లా కలెక్టర్ గమనించారు.ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం లేదా సమయపాలన పాటించకుండా ఆసుపత్రికి లేటుగా రావడం,బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేయకపోవడం పై 3 రోజులలో వివరణ ఇవ్వాలని తెలుపుతూ కలెక్టర్ మెమో జారీ చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,ఆసుపత్రి విధులను వైద్య సిబ్బంది, వైద్యులు ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## దరఖాస్తులకు గడువు పొడిగించాలి

**టీ మీడియా, జులై 29, వనపర్తి బ్యూరో :**



భవన నిర్మాణ కార్మికులు మరణ, ప్రసవ, వివాహ ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇచ్చిన మూడు రోజుల గడువు సరిపోదు. చాలామంది కార్మికులు హైదరాబాద్, పాలమూరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. వారి జిల్లా కేంద్రానికి వచ్చి బ్యాంకుకు వెళ్లి స్టేట్మెంట్ తీసుకొని భవన నిర్మాణ శాఖ కార్యాలయంలో సమర్పించాలి. కావున అధికారులు ఇచ్చిన మూడు రోజుల గడువును మరో నెల రోజులు పొడిగించాలని భవన నిర్మాణ కార్మికులు కోరుతున్నారు.

## శిథిలావ్యవస్థలో విద్యుత్ స్తంభాలు

**టీ మీడియా, జులై 29, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని 24 వార్డులో శిథిలావస్థకు చేరుకొని సీకులు తేలిన విద్యుత్ స్తంభాలు వాటి తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారుతున్నాయి. మంగళవారం ప్రజా సేవకులు వజ్రాల రమేష్ విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడో దశాబ్దాల క్రితంవేసిన విద్యుత్స్తంభాలను అధికారులుపట్టించుకో కపోవడంతో అవిఎప్పుడునేలకూలుతా యోతెలియ కభయపడుతున్నారు. ప్రమాదకరంగా మారిన స్తంభాలను వేలాడుతున్న తీగలను బాగుచేయాలని అధి కారులకు ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు తెలిపారు. విద్యుత్ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ముందే వర్షాకాలం కాబట్టి విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని కోరారు.

# పాతసీసా కొత్త మద్యం

- చౌక ధరలకు అమ్మకం
- 100 శాతంతో తయారీ



**టి మీడియా,జులై 29, పాలకొల్లు :**

మందుబాబుల అవసరాలను అవకాశంగా చేసుకొని కొన్ని ముఠాలు నకిలీ మద్యం అమ్మకాలతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి. ఖరీదైన బ్రాండ్ల ఖాళీ సీసాలను సేకరించి వాటిలో సొంతంగా తయారు చేసిన నాసిరకం మద్యం పోసి ఒరిజినల్ తరహా మూతలు బిగించి, నకిలీ లేబుళ్లు అతికిస్తున్నారు. మద్యం తయారీకి ముడి సరకు ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ (స్పిరిట్?లో) నీరు, రంగు కలిపి సీసాల్లో పోసి మద్యం తయారు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం వాటిలో 42 శాతం మాత్రమే ఆల్కహాల్ ఉంటే స్పిరిట్‌లో మాత్రం 100 శాతం ఉంటుంది. దీనివల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**కొరియర్ ద్వారా సామగ్రి**

ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు శంభునిపేటలో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం తయారీ కేంద్రంపై పోలీసులు దాడి చేయగా స్పిరిట్, గ్లిజరిన్, కరమెల్, సీలింగ్ యంత్రం, ఖాళీ సీసాలు సుమారు రూ.10లక్షల విలువైన సామగ్రిని గుర్తించారు. వీటిని విజయవాడ, హైదరాబాద్, కడప తదితర ప్రాంతాల్లో తయారు చేస్తున్నట్లు కొంతమంది అధికారులు చెబుతున్నారు. అలాగే పాలకొల్లులో ఓ గోదాంలో తనిఖీలు చేసి 130 లీటర్ల స్పిరిట్, యంత్రం, ఖాళీ సీసాలు పట్టుకున్నారు. నకిలీ మద్యం తయారీకి వినియోగించే సామగ్రి హైదరాబాద్ నుంచి కొరియర్ ద్వారా తెస్తున్నట్లు గుర్తించారు.

**నీరు కలిపిన మద్యం**

యలమంచిలి మండలం శిరగారపల్లిలో ఖరీదైన మద్యం ఖాళీ సీసాల్లో నీరు కలిపిన చౌక మద్యం నింపి విక్రయిస్తున్నారు. పోలీసులు దాడిచేసి ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నారు. కల్తీ చేసిన 62 మద్యం సీసాలు, 970 సీసా మూతలు, 100 ఖాళీ సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఇరగవరం మండలం కంతేరుకు చెందిన ఓ వ్యక్తి పదే పదే పొరుగు రాష్ట్రాల మద్యం తీసుకొస్తూ పట్టుబడ్డారు. తహసీల్దార్ కోర్టులో రూ.లక్ష జరిమానా విధించి, కార్లు సీజ్ చేశారు.

**యథేచ్ఛగా దిగుమతి**

కొంతకాలంగా హైదరాబాద్ నుంచి ప్రైవేటు బస్సులు, పార్సిల్ సర్వీసుల ద్వారా మద్యం తయారీకి వినియోగించే సరకులు యథేచ్ఛగా దిగుమతి చేసుకుంటున్నా నిఘా అధికారులు గుర్తించలేకపోయారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరికీ అనుమానం రాకుండా వీరు తయారీ ప్రాంతాన్ని పది రోజులకు ఒకసారి మార్చుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా పాలకొల్లు నుంచి కొమరగిరిపట్నానికి గతనెల యంత్ర సామగ్రి, ముడిసరకు తరలించారు. ఈ ముఠాలో సభ్యుడైన ఓ వ్యక్తి చెగోడీలు తయారు చేస్తుండటంతో దానికి సంబంధించిన వస్తువులని చుట్టుపక్కల వాళ్లని నమ్మించారు.

**100 శాతం ఆల్కహాల్**

మద్యం తయారీకి ముడి సరకు ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ (స్పిరిట్) డిస్టిలరీ మద్యం రవాణా అవుతూ ఉంటుంది. రవాణా సమయంలో ఇది బయటకు వస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విధంగా తీసుకొచ్చిన స్పిరిట్‌లో నీరు, రంగు కలిపి సీసాల్లో పోసి మద్యం తయారు చేస్తున్నారు. ఈ విధంగా తయారైన మద్యంలో ఆల్కహాల్ 100 శాతం ఉంటుంది. దీనివల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. నకిలీ మద్యం తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పశ్చిమ గోదావరి జిల్లా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కుమరేశ్వరన్ తెలిపారు.

# ఇద్దరు వ్యాపారులను బెదిరించిన వ్యక్తి అరెస్ట్...

- చట్ట వ్యతిరేక పనులు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
- గోదావరిఖని 1టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనారెడ్డి

**టీ మీడియా,జులై 29,గోదావరిఖని :**




గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 18/7/2025 రోజు,ఒక వ్యక్తి కళ్యాణ్ నగర్ లో వ్యాపారం చేస్తున్నటువంటి ఇద్దరు వ్యాపారస్థులకు ఫోను చేసి,ఒక్కొక్కరు తలా పది లక్షల రూ.ఇవ్వాలంటూ లేనిచో వారి కుటుంబ సభ్యులకు హాని చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడినాడు.అంతేకాకుండా,గత కొంత కాలం క్రితం గోదావరిఖని చౌరస్తాలో ఒక వ్యక్తిని మర్డర్ చేసింది నేనేనంటూ అదే పరిస్థితి నీ ఫ్యామిలీకి కూడా పడుతుందని సదరు వ్యక్తులను బెదిరించినాడు.అట్టి ఫోను బెదిరింపులతో భయపడిపోయిన వ్యాపారస్తులు ప్రాణభయంతో భయాందోళన గురై తేది: 22/07/2025 రోజున,ధైర్యం చేసి,ఒక వ్యాపారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆదేశాల మేరకు,ఎస్సై కే.రమేష్ కేసు నమోదుచేసి,దర్యాప్తు ప్రారంభించినారు.సదరు వ్యాపారి దరఖాస్తులో అతనిని బెదిరించిన వ్యక్తి ఫోన్ నెంబర్ తెలుపగా అట్టి ఫోన్ నెంబర్ ద్వారా,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గోదావరిఖని పోలీసులు చాకచక్యంగా పట్టుకుని,అతనిని గోదావరిఖని చంద్రశేఖర్ నగర్ కి చెందిన యాదనవేని తిరుపతి, తండ్రి వెంకటి గా గుర్తించి,మంగళవారం రోజున అరెస్టు చేసి,అతని వద్ద బెదిరింపులకు పాల్పడడానికి ఉపయోగించిన,ఫోన్ ను స్వాధీన పరుచుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది అన్ని సీఐ తెలిపారు.నిందితుని వివరాలు తిరుపతి యాదన వేణి,తండ్రి వెంకటి,వృత్తి హమాలి,ఆర్/ఓ చంద్రశేఖర్ నగర్ గోదావరిఖని,నిందితుడు తిరుపతి గత ఐదు సంవత్సరాల క్రితం తన సొంత ఊరు అయినా కాన్కూర్ (హెచ్),ఇందారం, జైపూర్ మండలం మంచిర్యాల జిల్లా నుండి చంద్రశేఖర్ నగర్ గోదావరిఖనికి వచ్చి కిరాణం షాపులలో హమాలీ పని చేసుకుంటూ.. జీవిస్తున్నాడు.ఈ మధ్యనే చంద్రశేఖర్ నగర్ లో ఇల్లు కూడా కొనుగోలు చేసి, కుటుంబంతో ఉంటున్నాడు.కిరాణం షాపు యజమానుల యొక్క కదలికలు రోజు చూస్తూ వారిని బెదిరించి డబ్బులు సులభంగా తీసుకోవచ్చని తేదీ 18/07/2025 రోజున,రాత్రి 10:30 గంటల నుండి11:00 గంటల మధ్య వారికి ఫోన్లు చేసి బెదిరించాడు.మొదటగా వ్యాపారస్తులు సైబర్ నేరాలకు సంబంధించింది కావచ్చు అనుకున్నారు. తర్వాత రెండు,మూడు రోజులు భయాందోళనలకు గురి అయ్యారు.ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేసిన ఎవరిని ఉపేక్షించేది లేదని ఒకవేళ అలాంటి పనులు చేసినట్లయితే వారిపైన చట్టపరమైనటువంటి చర్యలు తప్పవని సీఐ హెచ్చరించినారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,ఎస్సై కే.రమేష్,సిబ్బంది ఉన్నారు.

## ట్రైనింగ్ సెంటర్‌లో అడ్మిషన్లు

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, జులై 29, వనపర్తి బ్యూరో :**



ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో ప్రస్తుతం బాగా డిమాండ్ ఉన్న వృత్తి విద్యా కోర్సుల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆసక్తి గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టర్ తన చాంబర్లో ప్రభుత్వ ఐటిఐ, అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ కు సంబంధించిన వాల్ పోస్టర్ను సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) నెలకొల్పి వాటిలో ప్రస్తుతం బాగా డిమాండు ఉన్న కోర్సులను ప్రవేశపెట్టింది అన్నారు. ఈ ఆధునిక వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు గాను రెండో విడత అడ్మిషన్లు ప్రారంభం అయినట్లు చెప్పారు. నైపుణ్యవంతమైన వృత్తి విద్యతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రముఖ టాటా సంస్థతో కలిసి అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి (6) కోర్సులను ప్రవేశ పెట్టిందన్నారు. కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులని, కోర్సును బట్టి ఒకటి లేదా రెండు సంవత్సరాల కోర్సులు ఉన్నట్లు తెలిపారు. కోర్సు పూర్తి అయిన వెంటనే ఉపాధి, ఉద్యోగ కల్పన కు ఈ ఆధునిక కోర్సులు ఎంతగానో ఉపయోగ పడతాయని వీటినిజులై31లోగా భర్తీచేసేందుకుగడువు ఉన్నట్టుతెలిపారు. మరిన్నివివరాలకు అధికారికవెబ్‌సైట్http://iti.telangana.gov.inను సందర్శించగలరు లేదాక 9490202037, 9849244030, 7995335372 కాల్ చేయవచ్చని సూచించారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్, టీ గెట్ చంద్రశేఖర్ గౌడ్, ఏ ఎల్ వో వేణుగోపాల్, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## క్రీడలకు పుట్టినిల్లు వనపర్తి

- జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు వాకిటి శ్రీధర్
- డివైఎస్ఓ సుధీర్ కుమార్ రెడ్డి

**టీ మీడియా, జులై 29, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్, సుధీర్ రెడ్డి ఆగస్టు 3,4 తేదీలలో హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లా స్థాయి అథ్లెట్స్ ను ఎంపిక కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ వనపర్తి మొదటి నుంచి కూడా వనపర్తిక్రీడలకు పుట్టినిల్లు అని ఆనాటి నారాయణదాసు పిడి శిక్షణలో అనేక మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో క్రీడలకు ప్రాతినిధ్యం వహించి వనపర్తికి గొప్ప కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టారని ఈ గొప్పతనం నారాయణదాసు కి చెందుతుందని కొనియాడారు. ఇప్పుడు కూడా అదే పరంపర కొనసాగాలని క్రీడలకు సంబంధించిన ఎలాంటి అవసరాలు సౌకర్యాలను సమకూర్చడంలో మా సహాయ సహకారాలు ఉంటాయని వారన్నారు. వెనకబడ్డ వనపర్తి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా క్రీడాకారుల దేహదారుడ్యాన్ని సాధించడంలో తల్లిదండ్రులు పిల్లలకు క్రీడాకారులకు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని అప్పుడే వారు క్రీడల్లో రాణిస్తారని సూచించారు. జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మీ యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించి గెలుపు ఓటములను సమానంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఆగస్టు మాసంలో 3,4 తేదీలలో హనుమకొండలో జరుగు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ కొరకు వనపర్తి జిల్లా సెలక్షన్లు మంగళవారం స్థానిక డాక్టర్ బాలకృష్ణయ్య స్టేడియంలో జూనియర్ సబ్ జూనియర్ సీనియర్ సెలక్షన్లు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ యొక్క సెలక్షన్స్ యు/14 , యు/16, యు/18 మెన్ అండ్ ఉమెన్ ఈ గ్రూప్ లలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సెలక్షన్స్ నందు జిల్లా నలుమూలల నుండి దాదాపుగా 300 మంది అథ్లెటిక్స్ పాల్గొనడం జరిగిందని ఇంత పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొనడం సంతోషదాయకమని క్రీడాకారులను వారి తల్లిదండ్రులను జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుధీర్ కుమార్ రెడ్డి, మోహన్లాల్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి శ్రీకాంత్, పీడీలు మంజుల,రాధిక,సునీత,యువరాజు, బసవరాజు, మహేష్, శ్రావణ్, దామోదర్ స్వామి,రాజశేఖర్, నరేష్, రాజప్ప, నవీన్, తిరుపతి, జబ్బార్, అనిత పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా పర్యటన

- పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్

**టీ మీడియా, జులై 29, వనపర్తి బ్యూరో :**



మంగళవారం వనపర్తి పట్టణంలోని 14వార్డులో పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో బి.ఆర్.ఎస్ శ్రేణులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు మా వార్డులో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్,మహిళాఅధ్యక్షురాలు నాగమ్మ మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేస్తే నిలదీయాలని పిలుపు నిచ్చారు.అమరుడు శ్రీకాంత్ చారి మరణం రాష్ట్ర సాధనలో కీలకంఅయిందనిఅమరులఆశయాలుసాధించాలంటే కె.సి.ఆర్ నాయకత్వంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఏర్పడాలనిఅన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయ దుందుభి మోగిస్తోంది అని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జినందిమల్ల అశోక్ , ప్రధాన కార్యదర్శి గంధం. పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్స్ ఉంగ్లం. తిరుమల్, నాగన్న యాదవ్,కంచె.రవి,గులాం ఖాదర్ ఖాన్,స్టార్.రహీమ్, వార్డ్ నాయకులు గోకం. శివ,గోవర్ధన చారి,గన్నోజు మోహన్,శ్యాం,నాయకులు నందిమల్ల.రమేష్, యుగంధర్ రెడ్డి,నందిమల్ల.సుబ్బు, జానం పేట.శ్రీనివాసులు, రామకృష్ణ,మాధరావ్ పల్లె. బాలరాజు, అనపటి.రాము, శిరీవాటి . శంకర్, కుమ్మరి.రామస్వామి, అలీం,మహబూబ్,ఖాదర్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్నాను జయప్రదం చేయాలి

**టీ మీడియా, జులై 29, వనపర్తి బ్యూరో:**



ఉపాధ్యాయసమస్యలుపరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాటం కమిటీ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో సమస్యలతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండవ పిఆర్సీని, ఐదు డీఎలను వెంటనే ప్రకటించాలని వారు కోరారు.ఈకుబేర్ లో పెండింగ్ వివిధరకాల బిల్లులను విడుదల చేయాలని కోరారు .రెండవ దశ కార్యక్రమం ఆగస్టు1 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగి ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుఎస్పిసి జిల్లానాయకులు ఎస్.రవిప్రసాద్గౌడ్, కే.యేసోఫ్, డి.కృష్ణయ్య, బి.శ్రీనివాసులు, శివారెడ్డి, కొంకల వెంకట్ నారాయణ, సి . మద్దిలేటి, చిన్న రాములు,బి. వెంకటేష్ ,పి.శ్రీనువాస్ గౌడ్, యం.డి.హమీద్, శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్, జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా..

**చోద్యం చూస్తున్న అధికారులు**

**టీ మీడియా ,జులై 29,భీమదేవరపల్లి:**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఇసుక అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. చెరువులు, కుంటలు వదిలి ఇప్పుడు వాగులను తవ్వుతున్నారు. వాగుల్లోని మట్టిని ట్రాక్టర్ డబ్బాల్లో నింపి కడుగుతున్నారు. అలా కడిగిన మట్టి ఇసుకగా మారుతుంది. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులు ముమ్మరంగా సాగుతుండటంతో వారికి ఇసుకను సరఫరా చేస్తున్నారు. నాణ్యత లేని ఇసుక వల్ల కట్టే ఇండ్లు బలంగా ఉండవని తాపీ మేస్త్రీ లు మొత్తుకుంటున్నారు. ఇసుక కూపన్లు అధికారులు ఇచ్చినప్పటికీ ట్రాన్స్ పోర్ట్ సమస్య తో చేసేది లేక గృహ నిర్మానదారులు నాణ్యత లేని ఇసుకను కొనుగోలు చేస్తున్నారుదీంతో ఇసుక అక్రమదారులు ఒక్కో ట్రాక్టర్ కు రూ.5 నుండి 6వేలు వరకు గుంజుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేం సంబంధం లేదనే చందంగా వ్యవహరిస్తున్నారు. దీంతో సిద్దిపేట %-% హనుమకొండ ప్రధాన రహదారిపై ముల్కనూరు బ్రిడ్జి పక్కనే ట్రాక్టర్ డబ్బాల్లో ఇసుకను నింపి నిల్వ చేస్తున్నారు. ఇదంతా అధికారుల ముందు నుండే యదేచ్ఛగా ఈ దందా జరుగుతుందని మండల ప్రజలు బాహాటంగా పేర్కొంటున్నారు. అయితే ఇది తమ పని కాదని, మైనింగ్ డిపార్ట్ మెంట్ వాళ్ళు చూసుకోవాలని రెవెన్యూ అధికారులు మాట దాటేస్తున్నారు.ఇదిలా ఉంటే నాణ్యత లేని ఇసుక వాడితే ఇండ్లు బలంగా ఉండవని, ఇంటి నిర్మాణ దారులు నష్టపోతే తామేమి చేస్తామని మండల పరిషత్ కార్యాలయం లో ఒక అధికారి బాహాటంగా పేర్కొన్నాడు. మెట్ట ప్రాంతమైన భీమదేవరపల్లి మండలంలో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని తెలిసినా.. ఇసుకను తోడేస్తున్న అక్రమదారులపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## యూరియా కొరత ఎందుకొచ్చింది

- ఖమ్మం ఇకపై బీజేపీ అడ్డా
- తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు

**టీ మీడియా ,జులై 29,ఖమ్మం:**



జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని.. అభివృద్ధి మాత్రం లేదని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులతో ఖమ్మం జిల్లాలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరుగుతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఏ ఎన్నికలైనా బీజేపీ అభ్యర్థులదే విజయమని జోస్యం చెప్పారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుల గడ్డ కాదని.. ఇకపై బీజేపీ అడ్డా కాబోతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో చాలామంది కమ్యూనిస్టులు తనకు టచ్‌లో ఉన్నారని తెలిపారు. కమ్యూనిస్టులు బీజేపీలోకి రావాలని స్వాగతం పలికారు. ఇవాళ(మంగళవారం) ఖమ్మం జిల్లాలో రామచంద్రరావు పర్యటించారు. ఖమ్మం నగరంలో రామచంద్రరావు రోడ్ షో నిర్వహించారు. నగరంలోని ఫంక్షన్ హాల్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం అందజేస్తున్న యూరియా లెక్కలకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని రామచంద్రరావు ఆరోపించారు. తెలంగాణకు ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటివరకు 6.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని కేంద్రప్రభుత్వం అందజేసిందని స్పష్టం చేశారు. ఇంకా ఎంత యూరియా కావాలంటే అంత ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. రబీ సీజన్ 2004-2005లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని... కానీ తెలంగాణలో 12.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు యూరియా లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. రబీలో అదనంగా ఉన్న యూరియా ఇప్పుడు ఎందుకు లేకుండా పోయిందని.. ఎందుకు కొరత వచ్చిందో రేవంత్ ప్రభుత్వం పరిశీలించుకోవాలని సూచించారు. రాజకీయాల కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. తాను చెప్పింది తప్పయితే తాను తన పదవికి రాజీనామా చేస్తానని.. మీది తప్పు అయితే మీరు రాజీనామా చేస్తారా అని తుమ్మలకు సవాల్ చేశారు. తుమ్మల తనకు మిత్రులే అది తర్వాత సంగతి అని చెప్పుకొచ్చారు రామచంద్రరావు.బీసీ రిజర్వేషన్ విషయంలో తాము చిత్తశుద్ధితో ఉన్నామని రామచంద్రరావు నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆక్షేపించారు. బీసీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ది బీసీ రిజర్వేషన్ కాదని.. ముస్లింల రిజర్వేషన్ అని ఆరోపించారు. కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తోందని విమర్శించారు. తాము ముస్లింల రిజర్వేషన్‌కు వ్యతిరేకం కాదని క్లారిటీ ఇచ్చారు. ముస్లింలకు ఓబీసీ రిజర్వేషన్ అమలు చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏం చేస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఖమ్మం, నల్గొండ బ్యాచ్ ముఖ్యమంత్రిని సరిగా పని చేయనీయటం లేదని రామచంద్రరావు విమర్శలు చేశారు.

## బస్సును ఢీకొన్న ట్రక్కు

### 18 మంది మృతి

**టీ మీడియా జూలై 29,దేవఘర్:**



జార?ండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కన్వరియాలతో వెళ్తున్న బస్సు.. గ్యాస్ సిలిండర్ల వాహనాన్ని ఢీకొన్నది. మంగళవారం ఉదయం 4.30 నిమిషాలకు దేవఘర్‌లో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు 18 మంది మృతిచెందారని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే పేర్కొన్నారు. దుమ్కా జోన్ ఐజీ శైలేంద్ర కుమార్ సిన్హా మాట్లాడుతూ.. 32 సీట్లు ఉన్న బస్సులో కన్వరియాలు వెళ్తున్నట్లు తెలిపారు. మోహన్‌పురా పోలీసు స్టేషన్ పరిధిలోని జామునియా అటవీ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ డిప్యూటీ ఎస్పీ లక్ష్మణ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదంలో కనీసం 9 మంది మృతిచెందారని, గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు.

## ప్రయివేట్ ఫైనాన్స్‌ల మాయలు

- నకిలీ సర్టిఫికెట్ల ముఠా గుట్టురట్టు
- కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లుస్వాధీనం

**టీ మీడియా ,జులై 29, వరంగల్ బ్యూరో :**



రెండు వేర్వేరు సంఘటనల్లో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిస్తూ బోగస్ వాహన రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్ సర్టిఫికేట్లను తయారీ చేసున్న రెండు ముఠాలకు సంబంధించి 15 మందిని కేటుగాళ్ళను టాస్క్ ఫోర్స్, హన్మకొండ, మిల్స్ కాలనీ, కెయూసి పోలీసులు ఆర్.టి.ఏ అధికారులతో సంయుక్తంగా కలిసి అరెస్టు చేయగా మరో ఐదుగురు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు 6 డెస్క్ టాప్ కంప్యూటర్లు, 2 ల్యాప్ టాప్లు, 2 థర్మల్ ప్రింటర్స్, 17 సెల్ ఫోన్ల తో పాటు కంప్యూటర్ చిఫ్ తో కూడిన పివిసి కార్డులు, కార్డు ప్రింటింగ్ కు అవసరమైన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.లిపోలీసులు అరెస్టు చేసిన వారిలో 1. యం.డి ఆసిఫ్ ఖురేషి (46), హన్మకొండ, 2. వడ్లకొండ శ్రీనివాస్(46) హన్మకొండ, 3. యం.డి నవాబ్ (60), లెబర్ కాలనీ, వరంగల్, 4. యం.డి సాబీర్ (44), ఎల్.బి నగర్, 5. మణికంటి ప్రభాకర్ రెడ్డి(50), నయింనగర్, హన్మకొండ, 6. గుగ్గిళ్ళ చెర్రిబాబు (50), కాపువాడ, హన్మకొండ, 7. కెషోజు రాజ్కుమార్ అలియాస్ డి.ఎల్ రాజు (49), గుడిబండల్, హన్మకొండ, 8. యం.డి ఆసిఫ్ (29), కరుణాపురం, ధర్మసాగర్, 9. అంకం శ్రీనివాస్ (50), ధర్మసాగర్, 10. గొనెల రమేష్ అలియాస్ వాగ్దేవి రమేష్ (41), సుధానగర్, హన్మకొండ, 11. ఎన్. శశివర్ధన్(31), ఫోర్టు వరంగల్, వరంగల్, 12. నరిశెట్టి రాజేష్ (37), కరీమాబాద్, వరంగల్, 13.తండ దిలిప్ కుమార్ (29), శాయంపేట హవేలి, గీసుగొండ, 14. ముజ్జిగ ఓంప్రకాశ్ (31), నక్కలపెల్లి, వరంగల్, 15. ముషిపట్ల అక్షయ్ కుమార్ (29), ఫాతీమానగర్, కాజీపేటకు చెందిన వారిగా గుర్తించడం జరిగింది. ప్రస్తుతం పరారీలో వున్న నిందితులు లక్ష్మమ్మ, సతీష్, వేల్పుల ప్రశాంత్, దేవులపల్లి శ్రావణ్, మామిడి రాజు ఏ భూపాలపల్లి రాజు వున్నారు. పట్టుబడిన నిందితుల్లో అధికశాతం ఆర్.టి.ఓ బ్రోకర్లు మరియు వాహన కన్సల్టెన్సీ యజమానులు వున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా వివరాలను వెల్లడిస్తూ. ఈ రెండు కేసులకు సంబంధించి హన్మకొండ పోలీసులు అరెస్టు చేసిన ఇద్దరు ప్రధాన నిందితులైన ఎమ్.డి. ఆసిఫ్ ఖురేషి, వడ్లకొండ శ్రీనివాస్ లు ఆర్.టి.ఏ ఏజెంట్లుగా చెలామణి అవుతున్నారు. ఫైనాన్స్ ద్వారా వాహనాలు కొనుగోలు చేసిన వాటి వాయిదాలు తిరిగి చెల్లించని పక్షంలో ఫైనాన్స్ సంస్థలు స్వాదీనం చేసుకున్న వాహనాలను సదరు వాహన ఫైనాన్స్ సంస్థలు తిరిగి విక్రయించే సమయంలో తప్పనిసరిగా ప్రేష్ రిజిస్ట్రేషన్ కార్డు కొసం ఆర్.టి.ఓ కార్యాలయానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. కాని వాహన ఫైనాన్స్ సంస్థలు అలా చేయకుండా స్వాధీనం చేసుకున్న వాహనాలను నేరుగా స్థానికంగా వున్న వాహన కన్సల్టెన్సీ వ్యాపారస్తులకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లతో పాటు ఓరిజినల్ వాహన రిజిస్ట్రేన్ కార్డు లేకుండా వాహనాన్ని విక్రయించేవారు. దీనితో వాహన కన్సల్టెన్సీ వ్యాపారస్తులు వాహనాలను విక్రయించేందుకుగాను అవసరమైన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాల కొసం ప్రధాన నిందితులను సంప్రదించేవారు. దీనితో నిందితులు కన్సల్టెన్సీ ద్వారా విక్రయించే వాహనాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్లైన్ ద్వారా సేకరించి, ఆన్లైన్ లో కొనుగొలు చేసిన పి.వి.సి. కార్డ్ లపై మరియు ఆర్.టి.ఓ కార్యాలయముల నుండి అక్రమంగా వివిధ మార్గాల్లో సేకరించిన ఓరిజినల్ కార్డులపై థర్మల్ ప్రింటింగ్ మిషన్ ద్వారా ఒరిజినల్ తరహాలో రిజిస్ట్రేషన్ కార్డులను తయారు చేసి కన్సల్టెన్సీ వ్యాపారస్తులకు అందించడంతో కన్సల్టెన్సీ వ్యాపారస్తులు వాహన ఫైనాన్స్ సంస్థల నుండి కొనుగొలు వాహనాలను ప్రజలకు విక్రయిస్తూ బోగస్ రిజిస్ట్రేషన్ పత్రాలను ఉపయోగించి ఆన్లైన్ లో ఫ్రెష్ రిజిస్ట్రేషన్ లను ఆర్.టి.ఏ నుండి జారీ చేయిస్తున్నారు.

**మరో సంఘటనలో**

కె.యూ.సి మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు అరెస్టు చేసిన నిందితులందురు ఆర్.టి.ఏ బ్రోకర్లుగా పనిచేస్తూ ఫిట్నెస్ సర్టిఫికేట్ రెన్యూవల్ అవసరం ఉన్న వాహనాలకు మరియు ఓనర్ షిప్ ట్రాన్స్ఫర్ సమయంలో ఆర్.టి.ఏ నిబంధనల ప్రకారం వాహన భీమ పత్రాలు తప్పనిసరి కావున దానిని ఆసరాగా చేసుకొని, అవసరమైన భీమా పత్రాల కొసం ఈ ముఠా సభ్యులు ముందుగా ఒక ఓరిజినల్ భీమా పాలసీని తీసుకొని, వారికి వున్న పరిజ్ఞానంతో పాలసీపై ఉన్న వివరాలను మార్చి వాటి స్థానంలో వారికి కావల్సిన వాహన వివరాలు, కావాల్సిన పాలసీ గడువు తేదీలతో కూడిన బోగస్ వాహన పాలసీలను రూపొందించేవారు. ఈ విధంగా రూపొందించిన భీమా పత్రాలను ఆర్.టి.ఓ కార్యాలయానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసి ఫిటెనెస్ రెన్యూవల్ సర్టిఫికెట్ పొందే విధంగా నిందితులు వాహనదారులకు సహకరిస్తూ వారి వద్ద నిందితులు పెద్ద మొత్తంలో డబ్బు వసూళ్ళుకు పాల్పడేవారు.ఈ రెండు సంఘటనల్లో నిందితులు బోగస్ రిజిస్ట్రేషన్ కార్డ్స్, బోగస్ భీమా పత్రాలను అందజేయడం ద్వారా పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. అలాగే ఆర్.టి.ఓ విభాగానికి సంబంధించి ఎవరైన ఉద్యోగులు నిందితులకు సహకరించానే కోణంపై పోలీసులు విచారణ జరుపుతున్నట్లుగా సెంట్రల్ జోన్ డిసిపి వెల్లడించారు. ప్రతిభ కనబరిచన వరంగల్ ఏసిపి శుభంప్రకాశ్, హన్మకొండ ఏసిపి నర్సింహరావు, టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, ఇన్స్‌స్పెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్, బాబులాల్, పవన్ కుమార్ మరియు కెయూసి, మిల్స్ కాలనీ, హన్మకొండ ఇన్స్‌స్పెక్టర్లు రవికుమార్, రమేష్, శివకుమార్ తో పాటు, టాస్క్‌ఫోర్స్, కెయూసి, మిల్స్ కాలనీ, హన్మకొండ పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బందిని సెంట్రల్ జోన్ డిసిపి అభినందించారు.

## భార్యా పిల్లలను వదిలేసి

### ట్రాన్స్ జెండర్‌తో సహజీవనం

- పోలీసులకు అప్పగించిన స్థానికులు

**టీ మీడియా ,జులై 29, జగిత్యాల:**

అన్యున్యంగా సాగుతున్న సంసారం ముత్యాలంటి ఇద్దరు పిల్లలు, భార్యతో కలిసి ఆనందంగా ఉండాల్సిన ఓ వ్యక్తి ట్రాన్స్‌జెండర్‌తో సహజీవనం సాగిస్తున్న ఘటన ఆశ్చర్యం కలిగిస్తోంది. భార్యా, పిల్లలను కాదని ఏకంగా ట్రాన్స్‌జెండర్‌తోనే నివాసం ఉంటున్నాడు. ఇంట్లో సహజీవనం సాగిస్తున్న సదరు వ్యక్తిని పట్టుకుని కుటుంబ సభ్యులు పోలీసులకు అప్పగించారు. ఈ ఆశ్చర్యకర ఘటన జగిత్యాలలో చోటు చేసుకుంది. ఎప్పుడు ఇలాంటి ఘటన జరగలేదని స్థానికులు ముక్కుపై వేలు వేసుకుంటున్నారు.

**2014లో వివాహం :** ఇద్దరు పిల్లల తండ్రి అయిన ఓ వ్యక్తి, తన భార్యను వదిలేసి ఏకంగా ట్రాన్స్?జెండర్‌తో సహజీవనం చేస్తున్న ఘటన అందరినీ షాక్?కు గురిచేసింది. జగిత్యాల పట్టణానికి చెందిన బింగి రాజశేఖర్ అనే వ్యక్తికి సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన లాస్యతో 2014లో వివాహమైంది. కాగా వీరికి ప్రస్తుతం ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవలి కాలంలో రాజశేఖర్ హైదరాబాద్‌కు చెందిన దీపూ అనే ట్రాన్స్ జెండర్‌తో సన్నిహిత సంబంధం ఏర్పరచుకున్నాడు. భార్య లాస్యను వదిలిపెట్టి దీపూతో హైదరాబాద్‌లోనే నివాసం ఉంటున్నాడు.

**మానసికంగా తట్టుకోలేక**

ఈ విషయం తెలిసిన భార్య లాస్య మానసికంగా తట్టుకోలేక ఆత్మహత్యయత్నం చేసింది. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె హస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. లాస్య ఆసుపత్రిలో ఉన్నప్పటికీ రాజశేఖర్ కనీసం ఆమెను చూసేందుకు రాకపోవడంతో ఆందోళనకు గురైన అత్తమామలు అతడి కోసం వెతకడం ప్రారంభించారు. ఈరోజు జగిత్యాలలో అతని ఇంట్లోనే ట్రాన్స్ జెండర్ దీపూతో కలిసి ఉన్నాడని



తెలుసుకున్నారు. వారు ఇద్దరు ఇంట్లో ఉండగానే తాళం వేసి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు రాజశేఖర్, ట్రాన్స్?జెండర్? దీపూలను పోలీస్? స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నారు.

## నకిలీ ఆయుర్వేదిక్ మెడిసిన్

### అమ్మకాల ముఠా గుట్టు రట్టు

**టి మీడియా,జూలై 29,ఆదిలాబాద్ :** పట్టణంలో సాయి ఆయుర్వేద మందుల దుకాణం పేరుతో సాగుతున్న నకిలీ ఆయుర్వేదిక్ మెడిసిన్ అమ్మకాల ముఠా గుట్టు రట్టు చేశారు పోలీసులు. చిన్న పిల్లలు , వృద్దులే టార్గెట్‌గా రోగం నయం చేస్తామంటూ నమ్మించి నకిలీ ఆయుర్వేదిక్ మందులు అంటగడుతున్న ముఠాను వలపన్ని పట్టుకున్నారు ఆదిలాబాద్ పోలీసులు. 9 మందిపై కేసు నమోదు చేసి 8 మందిని అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుం%ఎతీ% ఆరు ద్విచక్ర వాహనాలు, 15 మొబైల్ ఫోన్స్, 12 సిమ్ కార్డులు, నకిలీ ఆయుర్వేదిక్ మందులు.. పదివేల నగదు, ఆయుర్వేదిక్ మందుల షాపుకు చెందిన బ్యాంకు అకౌంట్‌లలోని 23 వేల నగదును సీజ్ చేశారు పోలీసులు.నిందితులు కర్ణాటకకు చెందిన వ్యక్తులుగా గుర్తించినట్టు ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపిన వివరాల ప్రకారం.. కుమార్ అనే కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తి బాబా అవతారం ఎత్తి మరో ఎనిమిది మందితో కలిసి ముఠాగా ఏర్పాడి ఆయుర్వేద వైద్యం పేరిట మోసాలకు పాల్పడుతున్నాడు. ఆదిలాబాద్ పట్టణంలో సాయి ఆయుర్వేదిక్ మందుల దుకాణాన్ని తెరిచిన కుమార్.. తమ వద్ద అన్ని రోగాలకు మందులు లభిస్తాయని నమ్మబలుకుతూ.. ఆస్పత్రుల వద్ద ముఠా సభ్యులను ఉంచి అమాయక జనాలను బుట్టలోకి వేసుకుని నకిలీ ఆయుర్వేద మందులను అంటగడుతున్నాడు. ఈ క్రమంలోనే ఓ కుటుంబానికి ఆయుర్వేద మందులు ఇవ్వగా.. అనారోగ్యం తగ్గకపోవడంతో మోసపోయామని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపి 8 మంది ముఠా సభ్యులను అరెస్ట్ చేసినట్టు తెలిపారు.నిందితులంతా కర్ణాటకకు చెందిన వారని.. వీరందరూ ఇదివరకే సూర్యాపేట, ఖమ్మం, సిద్దిపేట జిల్లాలలో ఇలాంటి మోసాలకు పాల్పడి తాజాగా ఆదిలాబాద్ జిల్లాలో మోసాలకు తెరలేపారని పేర్కొన్నారు ఎస్పీ. జిల్లా ప్రజలు ఎలాంటి బాబాలను, మూఢనమ్మకాలను నమ్మకుండా గుర్తింపు పొందిన వైద్యులను సంప్రదించి సరైన వైద్య చికిత్సను తీసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన ఆయుర్వేద వైద్యుల ద్వారానే చికిత్స, మందులు పొందాలని సూచించారు. నకిలీ మందులను వాడటం వల్ల ఉన్న రోగాలు పోకపోగా.. కొత్త రోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఎస్పీ హెచ్చరించారు.




## పిల్లలను కొని 'మీ బిడ్డే' అంటూ అందజేత

- సంతానలేమిని ఆసరా చేసుకున్న డాక్టర్?
- వైద్య వృత్తికే మచ్చ తెచ్చే వైనం

**టి మీడియా,జూలై 29,హైదరాబాద్:**




: అద్దెగర్భం ముసుగులో యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకులు చేసిన అకృత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో నవజాత శిశువులను కొనుగోలు చేసి సరోగసీ పద్ధతిలో పుట్టినట్లు పిల్లల్లేని దంపతులకు అప్పగించి సొమ్ము చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. డాక్టర్ నమ్రత సహా 8 మంది నిందితుల్ని విచారిస్తే 30ఏళ్లుగా సాగిన అక్రమాల బాగోతాలు బయటకొస్తాయని భావిస్తున్న పోలీసులు కోర్టులో కస్టడీ పిటిషన్ వేశారు. మరోవైపు నిందితులు కూడా న్యాయస్థానంలో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.పిల్లాడిని కొని విక్రయం : ఎంతోమంది చిన్నారులను తల్లి ఒడికి దూరం చేశారు. సరోగసీ ఎరవేసి ఎందరో దంపతులను మనోవేదకు గురిచేశారు. కాసుల కక్కుర్తితో అడ్డదారి తొక్కారు. తల్లిపిల్లల్ని వేరు చేస్తున్నామనే మానవత్వం మరిచారు. తప్పొప్పుల విచక్షణ గాలికొదిలేసి సంతానలేమిని సొమ్ము చేసుకునేందుకు ఎన్నో అక్రమాలకు తెరలేపారు. ఇదీ సికింద్రాబాద్‌లోని సృష్టి యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ ముసుగులో సాగిన దారుణాలు. పోలీసులు దర్యాప్తులో వెలుగుచూస్తున్న కొత్త విషయాలు ప్రస్తుతం ఉలికిపాటుకు గురిచేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో బాధితులు ఒక్కొక్కరుగా ఫిర్యాదు చేసేందుకు ముందుకొస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రాజస్థాన్?కు చెందిన దంపతులు సరోగసీ కోసం సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లోని డాక్టర్ నమ్రతను ఆశ్రయించారు. వారి వద్ద రూ.35 లక్షలు వసూలు చేసి సరోగసీ ద్వారా బిడ్డ పుట్టాడంటూ అసోంలో కొనుగోలు చేసినపిల్లాడినివిక్రయించారు.ఈ కేసులో గోపాలపురం పోలీసులు 8 మందిని అరెస్ట్ చేశారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. చంచల్?గూడ జైలులో రిమాండ్?లో ఉన్న ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతో సహా 8 మందిని 7 రోజుల పాటు కస్టడీకి కోరుతూ పోలీసు సోమవారం(నిన్న) న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తే 30 ఏళ్లుగా సాగించిన అక్రమాల బాగోతాలు బయటపడతాయని భావిస్తున్నారు. మరోవైపు డాక్టర్ నమ్రతతో సహా 8 మంది నిందితులు నాంపల్లి న్యాయస్థానంలో బెయిల్? పిటిషన్? దాఖలు చేశారు.

### ఇది వరకే ఆసుపత్రిపై ఫిర్యాదులు

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన బార్యభర్తలకు పెళ్లయి 18 ఏళ్లు దాటినా పిల్లలు పుట్టకపోవటంతో 2019లో యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతను ఆశ్రయించారు. వారి వద్ద రూ.13లక్షలు తీసుకొని సరోగసీతో బిడ్డను అందిస్తామంటూ నమ్రత భరోసానిచ్చారు. కొవిడ్ సోకి సరోగసీ చికిత్స అందిస్తున్న మహిళా మృతి చెందినట్లు బురిడీ కొట్టించారు. ఫెర్టిలిటీ కేంద్రం సాగిస్తున్న మోసాల గురించి తెలిసిన బాధితులు కేపీహెచ్‌బీ ఠాణాలో ఫిర్యాదు చేశారు.మరో ఘటనలో అమెరికాలో ఉంటున్న ప్రవాస దంపతుల నుంచి రూ.12లక్షలు తీసుకొని సరోగసీ బిడ్డ పేరుతో విశాఖపట్టణంలో కొనుగోలు చేసిన చిన్నారిని చేతికిచ్చారు. అనుమానం వచ్చిన వారు డీఎన్?ఏ పరీక్షలు చేయించారు. దీంతో అసలు నిజం బయటపడింది. 2015లో పోలీసులకు ఆసుపత్రిపై ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లోని కేంద్రాలకు వచ్చిన బార్యభర్తలకు వైద్యపరీక్షలు నిర్వహించి సరోగసీ కోసం విశాఖపట్టణం పంపుతున్నారు. అప్పటికే అక్కడకు వచ్చిన పేద, నిరుపేద మహిళలు, యువతులను సరోగసీకి సిద్ధంగా ఉన్నట్లు చూపిస్తారు.పిల్లల రూపురేఖలపై అనుమానం రావడంతో : దంపతుల నుంచి వీర్యకణాలు, అండాలను సేకరిస్తారు. వాటిని ఏ మహిళ గర్భంలో ప్రవేశపెట్టబోతున్నామనేది వివరిస్తారు. ఏ మాత్రం అనుమానం రాకుండా గర్భంలో ఊపిరిపోసుకుంటున్న బిడ్డకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు కాబోయే తల్లిదండ్రులకు అందజేస్తుంటారు. డెలివరీ సమయం ముందుగానే చెప్పి విశాఖపట్టణంలో బిడ్డను అప్పగిస్తారు. పిల్లల రూపురేఖలపై అనుమానం వచ్చిన బాధితులు డీఎన్ఏ పరీక్ష చేసినపుడు అక్రమాలు బయటపడుతున్నాయి. తమ బిడ్డలు కాదని తెలిసినా విషయం బయటకు పొక్కితే శిశువులను కొనుగోలు చేసినందుకు తమపై కేసు నమోదవుతుందనే ఉద్దేశంతో చాలా మంది మౌనం వహిస్తున్నట్లు ఓ పోలీసు అధికారి తెలిపారు.

## మృతులకు హాజరు వేసి జీతాలు

- ఉపాధి హామీ పథకం అమల్లో అక్రమాలు

**టీ మీడియా, జులై 29, అమరావతి బ్యూరో:**



ఉపాధి హామీ పథకం అమల్లో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. అయితే గత కొన్నేళ్లుగా చాలా గ్రామాల్లో అవినీతి పెరిగిపోయింది. దొంగ మస్తర్లు వేసి కొంతమంది పెద్దఎత్తున లబ్ధి పొందడం తాజాగా వెలుగులోకి వస్తున్నాయి. ఇలా డబ్బులు పొందిన వారిలో చనిపోయిన వారు, ఉద్యోగులు, ఉన్నతస్థాయి అధికారుల పేర్లు సైతం ఉన్నాయని గతంలోనే అధికారులు నిర్ధారించారు. ఎన్టీఅర్? జిల్లా పరిధిలోని పలు గ్రామంలో ఇటీవల బయటకొచ్చిన కొన్ని రికార్డులు ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతున్నాయి.గంపలగూడెం మండలానికి చెందిన 24 పంచాయతీల్లో దాదాపు 100 మందికిపైగా చనిపోయిన వారు పని చేస్తున్నట్లు చూపించారు. వీరు తాజాగా చనిపోయిన వారేమీ కాకపోవడం గమనార్హం. ఏడాది నుంచి మూడేళ్ల వ్యవధిలో మృతి చెందినా ఇప్పటికీ జాబితాలో ఉన్నారు. వారి పేరుతో వైఎస్సార్సీపీ పాలనలో రూ.లక్షల్లో వేతనాలు చెల్లించినట్లు అధికారులు గుర్తించారు.కుటుంబానికి ఒక జాబు కార్డు, ఆ కార్డుకు 100 రోజులు పని చూపిస్తారు. ఇక్కడ చాలా కుటుంబాల్లో రెండు, మూడు కార్డులు ఇచ్చేశారు. పని దినాలు పెంచి భారీగా దోచేశారు. ఒకటి కంటే ఎక్కువ కార్డులున్న కుటుంబాలు మండలంలో 500పైగా ఉన్నాయంటే దోపిడీని అంచనా వేయవచ్చు. ఒక్కో అదనపు కార్డుకు వంద రోజులు పని చేసినట్లు చూపించి అడ్డంగా దోచేశారు. అదనపు కార్డులు ఇచ్చినందుకు శ్రామికుల నుంచి కమీషన్లు వసూలు చేశారు.ఒకే పనిని ఇద్దరు ముగ్గురు క్షేత్ర సహాయకులు చేయించినట్లు చూపించడం రికార్డుల్లో నమోదు చేసి బిల్లులు చేసుకున్న పని విస్తీర్ణానికి క్షేత్రంలో చేసిన పనికి పొంతన లేకపోవడం, అసలు పని చేయకుండానే గతంలో చేసిన పనులు చూపి బిల్లులు చేయడం వంటి అక్రమాలు భారీగా జరిగినట్లు తెలుస్తుంది. ఈ విధంగా అక్రమంగా రూ.3 కోట్లకు పైగా నొక్కేశారు. ఇదంతా క్షేత్ర సహాయకులు, స్థానిక అధికారులు, మండల నాయకులు కుమ్మక్కై చేసినట్లు సమాచారం.

**అయ్య బాబోయ్**

ఉపాధి హామీ పథకానికి ఆత్మలు వచ్చాయిరూ. 3 కోట్లు గోల్‌మాల్ చేసిన వైఎస్సార్సీపీ నేతలు : వైఎస్సార్సీపీ పాలనలో గంపలగూడెం మండలంలో ఉపాధి పనుల్లో గూడుపుఠాణి జరిగింది. మృతులకు హాజరు వేసి జీతాలు ఇచ్చేశారు. బినామీ, బోగస్ కూలీలతో పనులు చేయించేశారు. పని చేయకుండానే చేసినట్లు చూపించేశారు. అనధికారిక ప్రాంతాల్లో పని చేయించేశారు. ఇలా ఒకటా రెండా లెక్కకు మించిన అక్రమాలతో రూ.3 కోట్లు గోల్‌మాల్ చేశారు.

**ఇష్టారాజ్యం**

మండలంలో 2024-25 ఏడాదికి రూ.22.86 కోట్ల పనులు చేశారు. అంటే దాదాపు పంచాయతీకి రూ.కోటి మేర కేటాయించారు. ప్రతి పంచాయతీలో అవకతవకలున్నా లింగాల, ఊటుకూరు, సత్యాలపాడు, రాజవరం, గాదెవారిగూడెం, అమ్మిరెడ్డిగూడెం గ్రామాల్లో భారీగా అక్రమాలు జరిగాయి. గతేడాది ఎన్నికల నేపథ్యం కావడంతో ప్రభుత్వం మారితే దోపిడీకి సాధ్యం కాదని క్షేత్రసహాయకులు, నాయకులు కలిసి మార్చిలోపే 90 శాతం పనులు పూర్తి చేశారు. కొన్నిచోట్ల అసలు ఉపాధి హామీకి సంబంధం లేని పంచాయతీల్లో పారిశుద్ధ్యం, డ్రెయినేజీల నిర్వహణ, చెట్లు నరకడం, కార్యాలయాలు శుభ్రం చేయడం వంటి పనులు ఉపాధి శ్రామికులతో చేయించారు.అటు ఉపాధి హామీలో, పంచాయతీలో రెండుచోట్ల బిల్లులు పెట్టుకున్నారు. పదుల సంఖ్యలో ఉద్యోగులకు జాబ్‌కార్డులు ఇచ్చి వారు పని చేయకుండానే చేసినట్లు చూపి స్వాహా చేశారు. కార్డున్న వారి తరపున బినామీలతో పని చేయించారు. కొన్నిచోట్ల వైఎస్సార్సీపీ నేతలు, అధికారుల తోటల్లో, ఇళ్లల్లో కూడా కూలీలతో పనులు చేయించారు. వైఎస్సార్సీపీ నాయకుల అండతో అధికారులు అక్రమాల వైపు కన్నెత్తి చూడలేదు.